విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 21 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## కొత్త రేషన్ కార్డుదారులకు

# గుడ్‌న్యూస్


## ఆ పథకాలకు మీరు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు!

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలలో కొన్నింటిని ఇప్పటికే అమలుచేస్తోంది. అయితే వీటిలో కొన్నింటికి రేషన్‌కార్డు ప్రమాణికంగా లబ్ధిదారులను గుర్తిస్తోంది. ఇందులో ముఖ్యంగా గృహజ్యోతి, మహాలక్ష్మి ఫ్రీగ్యాస్ పథకాలు ఉన్నాయి. గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగించిన లబ్ధిదారులకు జీరో బిల్లు జారీ చేస్తూ ఉచిత విద్యుత్తును అందిస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షనుదారులకు రూ.500ల సప్సీడీతో సిలిండర్ అందిస్తోంది. అయితే రేషన్ కార్డులు ఉన్నవారే వీటికి అర్హులు కావడంతో.. రేషన్ కార్డులు లేని చాలా కుటుంబాలు ఈ పథకాలకు అర్హత పొందలేకపోయారు. అయితే వీరికి కూడా ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రభుత్వ చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే గత కొన్నేళ్లుగా రేషన్ కార్డును లేని కుటుంబాలకు ఇటీవలే ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల లబ్ధిదారుల జాబితాలో ఈ కొత్త రేషన్ కార్డు హోల్డర్స్‌ను చేర్చాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే ఈ రెండు పథకాలకు కొత్త రేషన్ కార్డు హోల్డర్స్ నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు పేర్కొంది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలో కొత్త రేషన్ కార్డులు పొందిన వేలాది మంది లబ్ధిదారులకు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలు వర్తింపజేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. భీంపూర్ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో కొత్త రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల నుంచి ఉచిత విద్యుత్తు కోసం దరఖాస్తులు సేకరించారు.

**కొత్త రేషన్ కార్డు దారులు ఈ పథకాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

కొత్త రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులు ఆయా పథకాలకు అప్లై చేసుకునేందుకు మీ సమీపంలోని ఎంపీడీవో, మున్సిపల్ ఆఫీసుల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలను సంప్రదించాలి. పథకాలకు కావాల్సిన ధ్రువపత్రాలను తీసుకెళ్లి పథకాలకు అప్లై చేసుకోవాలి. ఉచిత విద్యుత్, కోసం నెలవారీ విద్యుత్తు బిల్లుతో పాటు ప్రజాపాలన రసీదు, కుటుంబసభ్యుల ఆధార్ కార్డు జిరాక్సులను అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. రూ.500 గ్యాస్ సబ్సిడీ కోసం ప్రజాపాలన కేంద్రంలో 17 అంకెల వినియోగదారు నంబరుతో పాటు గ్యాస్ సిలిండర్ తీసుకునే టైంలో ఇచ్చిన రసీదును తీసుకెళ్లాలి. అయితే గ్యాస్ ఏజెన్సీలో




-మిగతా

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 21 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్..

- దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు
- బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదు
- బీసీ ధర్నాపై హరీశ్‌రావు సెటైర్లు

హైదరాబాద్, --ప్రజా స్వేచ్ఛ
బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై

-మిగతా 3 లో



# బీసీ రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

### బీసీ బిల్లు ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతాం

### తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బీజేపీ,బీఆర్ఎస్ తీరును తప్పు పట్టిన రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ
బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను

-మిగతా 3 లో



### ప్రధాని మోడీ చైనా

## పర్యటన ఖరారు

- 2019 తర్వాత తొలిసారి
- ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన

న్యూఢిల్లీ,--ప్రజా స్వేచ్ఛ
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు

-మిగతా 3 లో



### ఆ ఓటర్ల వివరాలు

## వెల్లడించండి


- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ
బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే డిలీట్ చేసిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ సిర్ ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని

-మిగతా 3 లో

## మరోసారి భారత్‌ను టార్గెట్ చేసిన డొనాల్డ్ ట్రంప్..

- అదనంగా 25శాతం సుంకాలు..
- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు..!



న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను మరోసారి టార్గెట్ చేశారు. మిత్రదేశం అని చెప్పుకుంటూనే 50శాతం సుంకాలు విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేపడుతుండడంతోపై ట్రంప్ 25శాతం అదనంగా సుంకాలు విధించారు. సుంకాలు అమలు చేసేందుకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేశారు. సుంకాలు ఆగస్టు 7 నుంచి అమలులోకి రానున్నాయి.

-మిగతా 3 లో

## ఉత్తరాఖండ్ జలప్రళయం..

### 28 మంది కేరళ పర్యాటకుల బృందం గల్లంతు



న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ
ఉత్తరాఖండ్ జలప్రళయంతో అక్కడికి వెళ్లిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది. వారిలో ఓ దంపతులకు చెందిన బంధువు మీడియాతో మాట్లాడుతూ.. తాను వారితో మాట్లాడి ఒకరోజు గడిచిందన్నారు.తాము మాట్లాడినప్పుడు వారు ఉత్తరకాశీ నుంచి ఉదయం

-మిగతా 3 లో

## బీసీలపై కాంగ్రెస్ ది దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర మంత్రి బండిసంజయ్



హైదరాబాద్,
50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే

-మిగతా 3 లో



### ప్రజలను భ్రమ పెట్టేందుకే

## ఢిల్లీలో ధర్నాలు

- కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు


హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ
బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా

-మిగతా 3 లో

### కులగణనతో దేశానికి

## తెలంగాణ రోల్ మోడల్

- 42శాతం రిజర్వేషన్లలో వారికి అండగా నిలబడ్డాం
- బీసీ కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
- ఢిల్లీ మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ
తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ

-మిగతా 3 లో

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

### ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు



హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ
కేంద్రం హెూం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు.

-మిగతా 3 లో

# ఉగ్రముప్పు హెచ్చరికలు..

## దేశంలోని అన్ని ఎయిర్‌పోర్ట్స్‌లో హైఅలర్ట్




**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలకు ఉగ్రముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. సంఘ వ్యతిరేక శక్తులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించాయి. నిఘా వర్గాల హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. అన్ని ఎయిర్‌పోర్టుల్లో హైఅలర్ట్ ప్రకటించారు. సెప్టెంబర్ 22, అక్టోబర్ 2 మధ్య ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో హై అలర్ట్ ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విమానాశ్రయాలు, ఎయిర్‌స్ట్రిప్‌లు, హెలిప్యాడ్‌లు, వైమానిక దళ స్థావరాలు, ఫ్లైయింగ్ స్కూల్స్ వద్ద భద్రతను పెంచాలని సూచించారు. ఈ ఆదేశాలతో విమానాశ్రయాల వద్ద భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. టెర్మినల్స్, పార్కింగ్ ఏరియా తదితర ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పెంచారు. ఎయిర్‌పోర్టులకు వెళ్లే మార్గాల్లోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. విమానాశ్రయాల వద్ద ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్‌ను యాక్టివేట్ చేశారు. అవసరమైతే మాక్ డ్రిల్స్ నిర్వహించాలని పౌర విమానయాన భద్రతా బ్యూరో సంబంధిత అధికారులకు సూచించింది.

# ఫ్రాన్స్‌లో భీకర కార్చిర్చు..

## 12 వేల హెక్టార్లలో అడవి బుగ్గి



**న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ**

ఫ్రాన్స్ లో భారీ కార్చిచ్చు సంభవించింది. మంగళవారం దక్షిణ ఫ్రాన్స్‌లోని అవుడే డిపార్ట్‌మెంట్ ప్రాంతంలో అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ఈ కార్చిచ్చులో ఇప్పటివరకు దాదాపు 12 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవి కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. అక్కడికి కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు సైతం భారీగా పొగ వ్యాపించిందని చెప్పారు.మంటలను అదుపు చేయడానికి 1,800 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. దీనికి వైమానిక దళాల సాయం కూడా తీసుకుంటున్నారు. గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో అధికారులు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్చిర్చు ఇప్పటికే ఒకరిని బలితీసుకుంది. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. కార్చిచ్చుకు దగ్గరలో ఉన్న ఓ గ్రామం మొత్తాన్ని ఖాళీ చేయించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. కార్చిర్చు ప్రభావం ఎక్కువగా ఉండే సమీప ప్రాంతాల్లోని పలు గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా చుట్టుపక్కల రహదారులను మూసివేయడంతో రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

**ఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**



దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

# అమెరికాలో విమానం ప్రమాదం..

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

అమెరికాలోని అరిజోనా విమానాశ్రయానికి సమీపంలో మంగళవారం జరిగిన విమాన ప్రమాదంలో కనీసం నలుగురు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణం ఇంకా తెలియలేదు. దీనిపై నేషనల్ ట్రాఫిక్ సేఫ్టీ బ్యూరో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తున్నాయి. ప్రమాదం గురించి అధికారులు మాట్లాడుతూ, బీచ్‌క్రాఫ్ట్ 300 అనే చిన్న డ్యూయల్-ప్రొపెల్లర్ వైద్య రవాణా విమానం మధ్యాహ్నం సమయంలో చిన్లే విమానాశ్రయం సమీపంలో నేలపై కూలింది. దీంతో మంటలు చెలరేగాయని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. ప్రమాదంలో మరణించిన నలుగురు వ్యక్తులు ఆ ప్రాంతానికి చెందినవారుగా గుర్తించారు. విమానం ఒక రోగిని తీసుకెళ్లడానికి స్థానిక ఆసుపత్రికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

# సంక్షేమ పథకాలకు సీఎం పేరు ఉండొచ్చు

**కీలక తీర్పును వెలువరించిన సుప్రీంకోర్టు..!**



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వుల్లో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది.రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేధాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ . మావోయిస్ట్ మృతి



**రాయ్‌పూర్ -ప్రజా స్వేచ్ఛ**

ఛత్తీస్‌గఢ్‌లో రక్తపాతం కొనసాగుతోంది. బీజాపూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మరణించినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్ జిల్లాలోని పశ్చిమ అటవీ ప్రాంతంలో భద్రతా దళాల ఉమ్మడి బృందం మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపడుతుండగా కాల్పులు జరిగినట్లు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) పి.సుంరరాజ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి మరణించిన మావోయిస్టు మృతదేహాన్ని, ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. కాగా, తాజా ఎన్‌కౌంటర్‌తో, ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటి వరకు 227మంది మావోయిస్టులు మరణించారు. వీరిలో ఎక్కువ మంది బస్తర్ డివిజన్‌కు చెందినవారు


# అదానీ కారణంగానే ప్రధాని మౌనం

**న్యూఢిల్లీ**
**-ప్రజా స్వేచ్ఛ**



అదానీ కారణంగానే ప్రధాని మోడీ మోనం వహిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బుధవారం మండిపడ్డారు. అదానీపై అమెరికాలో దర్యాప్తు కారణంగానే ట్రంప్ నుండి "పదేపదే బెదిరింపులు" వస్తున్నప్పటికీ ప్రధానిమోడీ ప్రతిఘటించలేకపోతున్నారని, ఆయన చేతులు కట్టేసి ఉన్నాయని అన్నారు. రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తున్నందున వచ్చే 24 గంటల్లో భారత్‌పై గణనీయంగా టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ బెదిరించిన సంగతి తెలిసిందే. అలాగే భారత్ తగిన వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. ట్రంప్ ప్రకటన వెలువడిన మరుసటి రోజు రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారతీయులారా దయచేసి అర్థం చేసుకోండి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే బెదిరిస్తున్నప్పటికీ ప్రధాని మోడీ మోనం వహించడానికి కారణం అదానీపై అమెరికా దర్యాప్తు. మోడీ, ఎఎ(అదానీ, అంబానీ) మరియు రష్యా చమురు ఒప్పందాల మధ్య ఆర్థిక సంబంధాలను బహిర్గతం చేస్తే ముప్పు. మోడీ చేతులు బంధించబడ్డాయి" అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది. ప్రళయంలో ఇప్పటికే నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తువల్ల ధరాలీ గ్రామానికి చెందిన దాదాపు 60 మంది గల్లంతయ్యారు. నలుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. బుధవారం కూడా రెస్క్యూ టీమ్స్ గాలింపులు కొనసాగిస్తున్నాయి.

# ఐదు నెలల్లో ఐదు యుద్ధాలు ఆపిన: ట్రంప్




**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**

వేదిక ఏదైనా..సందర్భంతో పనిలేకుండా సెల్ఫ్ డబ్బ కొట్టడంలో ట్రంప్‌కు ఎవరూ సాటిరారు అని మరోసారి రుజువు అయింది. ఐదేళ్ల నెలల్లో ప్రపంచంలోని పలు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో పాటు ఐదు యుద్ధాలు ఆపానని, అందులో పాక్-ఇండియా యుద్ధానికి ముగింపునకు కృషి చేశానని ప్రగల్భాలు పలికారు. 2028 ఏడాది సంబంధించి ఒలింపిక్స్ గేమ్స్ లాస్ ఏంజిల్స్ వేదికగా జరగున్నాయి. ఈ సందర్భంగా వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని 20 రోజుల్లోనే ట్రంప్ తన వాదనను పునరావృతం చేశారు. మరోవైపు ట్రంప్ వ్యాఖ్యలను మోడీ ఖండించాలని, కాల్పుల విరమణ ఒప్పందంలో ట్రంప్ జోక్యంలేదని ప్రతిపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి.

# ఆన్‌లైన్ లో లైంగిక వేధింపులపై దిగ్గజ కంపెనీల నిర్లక్ష్య

**సిడ్నీ --ప్రజా స్వేచ్ఛ**



ఆపిల్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు తమ ప్లాట్‌ఫామ్‌లలో షేర్ చేయబడిన పిల్లల లైంగిక వేధింపుల విషయాలను "చూడనట్లు" వ్యవహరిస్తున్నాయని ఆస్ట్రేలియా ఆన్‌లైన్ వాచ్‌డాగ్ బుధవారం ఆరోపించింది. ఆపిల్ మరియు గూగుల్ యాజమాన్యంలోని వీడియో స్ట్రీమింగ్ సైట్ యూట్యూబ్ లు పిల్లల లైంగిక వేధింపుల గురించి తమకు వచ్చిన వినియోగదారుల ఫిర్యాదుల సంఖ్యను ట్రాక్ చేయలేదని, ఈ ఫిర్యాదులపై స్పందించడానికి ఎంత సమయం పట్టిందో కూడా వారు వివరించలేదని ఈ-సేఫ్టీ కమిషన్ కనుగొంది. ఈ కంపెనీలు పిల్లల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, వారిపై జరుగుతున్న నేరాలను పట్టించుకోనట్లు కనిపిస్తున్నాయని ఈ-సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ అన్నారు. ఆపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్ మరియు స్కైప్ వంటి కంపెనీలు పిల్లల లైంగిక వేధింపుల విషయాలను ముందస్తుగా గుర్తించడానికి సాధనాలను ఉపయోగించలేదని కూడా నివేదిక తెలిపింది. టెక్ కంపెనీలు పిల్లల లైంగిక వేధింపుల విషయాలను, AI- జనరేటెడ్ చిత్రాలను ఎలా పరిష్కరిస్తున్నాయో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కమిషన్‌కు నివేదించాలని కోరింది.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్..

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించారు.మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. “మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం” అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. “ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం” అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ‘ అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు.

### ప్రధాని మోడీ చైనా

## పర్యటన ఖరారు

(మొదటి తరువాయి)

వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆ ఓటర్ల వివరాలు వెల్లడించండి

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు చెప్పింది.జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఓ కాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారం లోగా రిప్లై నమోదు చేయాలని, ఏడీఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏ విషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. డిలీటైన 65 లక్షల ఓటర్లు మరణించార లేక శాశ్వతంగా ఇండ్లు మారారా.. అన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఏడీఆర్ తన అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికి ఉన్నట్లు నిరూపిస్తే, ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.

## ఉత్తరాఖండ్ జలప్రళయం..

(మొదటి తరువాయి)

8.30కు గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆ తర్వాత వారి మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత నుంచి వారితో ఎలాంటి కాంటాక్టు లేదని చెప్పారు. ఫోన్లలో బ్యాటరీ అయిపోయిందా, లేదంటే వారున్నచోట సిగ్నల్ లేదా, మరేదైనా జరిగిందా అనేది అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం.. హరిద్వార్‌కు చెందిన ఓ ట్రావెల్ ఏజెన్సీ 10 రోజులపాటు ఉత్తరాఖండ్ ట్రిప్ ఏర్పాటు చేసింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ధరాలీ కీలకమైన స్టాప్. అదేసమయంలో మంగళవారం అక్కడ భారీగా మెరుపు వరద విరుచుకుపడింది. క్షణాల్లో భవనాలు మట్టి కింద కూరుకుపోయాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. డజన్ల మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి జాడ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## బీసీలపై కాంగ్రెస్ దొంగ ప్రేమ

(మొదటి తరువాయి)

మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి తరువాయి)

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

# బీసీ రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

(మొదటి తరువాయి)

గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు– ఇటు– గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు– మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు.

బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి భారత్‌ను టార్గెట్ చేసిన డొనాల్డ్ ట్రంప్..

(మొదటి తరువాయి)

అదనపు సుంకాలు 21 రోజుల తర్వాత అమలులోకి వస్తుంది. ట్రంప్ తొలి సుంకాలు అమలులోకి రావడానికి 14గంటల ముందు అదనంగా సుంకాలు విధించేందుకు ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకాలు చేశారు. జులై 30న ట్రంప్ భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25శాతం సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పన్నుల ఆగస్టు 7 నుంచి అమలులోకి రానుండగా.. అదనపు సుంతకాలు ఆగస్టు 27 నుంచి అమలులోకి వస్తాయి. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేస్తుందని.. తద్వారా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు సహాయపడుతుందని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు సంతకాలు చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం.. రష్యాపై ఉక్రెయిన్ దాడి కారణంగా మార్చి 8, 2022న కొన్ని దిగుమతులు, పెట్టుబడులను నిషేధించారు. ఏప్రిల్ 15, 2021న అమెరికా సైతం ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం.. రష్యా నుంచి ముడి చమురు, పెట్రోలియం, పెట్రోలియం ఇంధనం, సంబంధిత ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడాన్ని అమెరికాలో నిషేధించారు. రెండో ఉత్తర్వు ప్రకారం.. భారతదేశంపై సుంకాలు విధించే ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులో.. భారత ప్రభుత్వం ప్రస్తుతం రష్యన్ ఫెడరేషన్ నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురును దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిసింది. వర్తించే చట్టాల ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ భూభాగంలో భారతదేశం నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించబడుతుంది. ఈ ఉత్తర్వులోని సెక్షన్ 3 ప్రకారం.. వినియోగం కోసం యూఎస్‌లోకి ప్రవేశించే, వినియోగం కోసం గోడౌన్ నుంచి తొలగించబడిన వస్తువులపై ఈ సుంకం వర్తిస్తుంది. ఈ అదనపు సుంకం 21 రోజుల తర్వాత అంటే ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుంది. అయితే, ఈ మినహాయింపు ఓడరేవు నుంచి నౌకలో లోడ్ చేయబడిన, తుది రవాణా మోడ్‌లో 21 రోజుల్లోపు యూఎస్‌లోకి ప్రవేశించిన వస్తువులకు వర్తిస్తుంది. ఇతర దేశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్నాయో లేదో తెలుసుకునే పనిని అధ్యక్షుడు ట్రంప్ తన వాణిజ్య మంత్రికి అప్పగించారు. ఈ దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ సోమవారం భారత్‌పై భారీ సుంకాలు విధిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. భారతదేశం నుంచి అమెరికాకు పంపే వస్తువులపై సుంకాలు పెద్ద మొత్తంలో పెంచబోతున్నామన్నారు. రష్యా నుంచి పెద్ద మొత్తంలో ముడి చమురును కొనుగోలు చేసి, దానిని ఇతర దేశాలకు అమ్మి, దాన్నుంచి భారీ లాభాలను ఆర్జిస్తోందని ట్రంప్ ఆరోపించారు. గత వారం ట్రంప్ భారత దిగుమతులపై 25 శాతం సుంకాన్ని.. అలాగే రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసినందుకు ప్రతీకార సుంకాలను ప్రకటించారు.

## ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

(మొదటి తరువాయి)

కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

(మొదటి తరువాయి)

సర్కార్ కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు. మోడీకి బీసీల బాధ తెలియాలనే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎప్పుడైనా పనిచేసి గెలిచారా..? ఎప్పుడూ రాముడు, హనుమంతుడు పేరు చెప్పి గెలవాలని చూస్తారని విమర్శించారు. మేము కూడా దేవుళ్లను పూజిస్తాం కానీ దేవుని పేరుతో రాజకీయం చేయం ఓట్లు–అడగమన్నారు. బీజేపీ ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఇలాంటి సొల్లు కబుర్లు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బీసీ అని ఓట్లేయించుకున్న బండి సంజయ్.. కిషన్ రెడ్డి మాట వింటు–న్నాడని విమర్శించారు. బీసీలకు మద్దతుగా రెడ్డిలు, బ్రాహ్మణులు, ఎస్సీలు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చారు. కానీ తెలంగాణ బీజేపీ బీసీ నేతలకు ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు.

# సంపాదకీయం

## ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !



ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# తెలంగాణలో చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకొస్తాం





**ప్రజా స్వేచ్ఛ – హైదరాబాద్ ప్రతినిధి**

చేనేత రంగానికి, నేతన్నల కుటుంబాలకు పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం(ఆగష్టు 7) సందర్భంగా నేతన్నలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి అందులో ఇలా ప్రస్తావించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో నేతన్నలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. చేనేత కార్మికుల పాత బకాయిలు విడుదల చేయడంతో పాటు, చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. చేనేత కార్మికుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం, తెలంగాణ నేతన్న పొదుపు , నేతన్న బీమా, తెలంగాణ నేతన్నకు భరోసా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# కన్న కూతురిపై లైంగికదాడి

## –కసాయి తండ్రికి ఉరిశిక్ష

**పశ్చిమ బెంగాల్ –ప్రజా స్వేచ్ఛ**

సభ్యసమాజం తలదించుకునే అత్యంత కిరాతకమైన నేరానికి పాల్పడిన ఓ కసాయి తండ్రికి న్యాయస్థానం మరణశిక్ష విధించింది. 15 ఏళ్ల కన్న కూతురిపైనే లైంగికదాడి చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన కేసులో ఈ సంచలన తీర్పు వెలువడింది. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ బర్ధమాన్ జిల్లా అసన్‌సోల్‌లో ఉన్న పోక్సో ప్రత్యేక కోర్టు ఈ ఘటన జరిగిన 15 నెలల్లోనే విచారణ పూర్తి చేసి నిందితుడికి ఉరిశిక్ష ఖరారు చేసింది.వివరాల్లోకి వెళితే, అసన్‌సోల్‌లోని హీరాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగ్‌బంధ్ ప్రాంతంలో గత ఏడాది మే 13న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. బాలిక తల్లి ఇంటికి వచ్చేసరికి, తన కూతురు మంచంపై పడి ఉండి ముక్కు, చెవుల నుంచి రక్తం కారుతూ కనిపించింది. ఆమె మెడపై కూడా గాయాలున్నాయి. భయంతో తల్లి కేకలు వేయడంతో



చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో భర్త తనను ఆస్పత్రికి వెళ్లకుండా అడ్డుకున్నాడని తల్లి ఆరోపించింది. అయితే, స్థానికులు బలవంతంగా బాలికను ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు తండ్రిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. పోస్ట్‌మార్టం నివేదికలో బాలికపై లైంగికదాడి జరిగినట్లు, అనంతరం తాడుతో గొంతు బిగించి చంపినట్లు తేలింది. పోలీసులు ఇంటి సమీపంలోని చెత్తకుండీ నుంచి హత్యకు ఉపయోగించిన తాడును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 16 మంది సాక్షుల వాంగ్మూలాలు, ఇతర కీలక ఆధారాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ముఖ్యంగా, బాధితురాలి శరీరంపై, దుప్పట్లపై లభించిన డీఎన్ఏ ఆనవాళ్లు నిందితుడైన తండ్రితో సరిపోలడం ఈ కేసులో తిరుగులేని సాక్ష్యంగా నిలిచిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సోమనాథ్ చట్టరాజ్ తెలిపారు. తల్లి వాంగ్మూలం, దర్యాప్తు అధికారి, వైద్యుల నివేదికలు, ఇతర సాక్ష్యాధారాల ఆధారంగా జడ్జి సుపర్ణ బందోపాధ్యాయ నిందితుడిని దోషిగా నిర్ధారించి, బుధవారం నాడు మరణశిక్ష విధిస్తూ తుది తీర్పును ప్రకటించారు.

# ఎస్ఐఆర్‌పై చర్చించాలి

## పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళన

**న్యూఢిల్లీ –ప్రజా స్వేచ్ఛ –**

బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై చర్చించాలనే డిమాండ్‌తో ప్రతిపక్షాల ఆందోళనతో బుధవారం కూడా పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పర్వం పట్టాయి. బుధవారం లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్లకార్డు పట్టుకుని నినాదాల హొరెత్తించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. ఈ గందరగోళ పరిస్థితుల్లోనే ఎటువంటి చర్చ లేకుండా మర్చంట్ షిప్పింగ్ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు. ఇటు రాజ్యసభలోనే ప్రతిపక్షాల ఆందోళన



కొనసాగింది. దీంతో సభ తొలిత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడగా, తిరిగి ప్రారంభమైన సభలోనూ ఆందోళన కొనసాగడంతో ఏకంగా గురువారానికి వాయిదా పడింది.

**పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్షాలు ఆందోళన**

బీహార్‌లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)కి వ్యతిరేకంగా పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాలు బుధవారం ఆందోళన నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని మోడీ ప్రభుత్వానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాల హొరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాధీ, సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్, డిఎంకె ఎంపి కనిమొళి ఇతర ప్రతిపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మళ్లీ సభ వాయిదా పడిన తరువాత కూడా ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి.

**పార్లమెంట్‌లో బీహార్ ఎస్ఐఆర్‌పై చర్చించలేం: మంత్రి రిజిజు**

పార్లమెంట్‌లో బీహార్ ఎస్ఐఆర్‌పై చర్చించలేమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ అంశంపై పార్లమెంట్‌లో చర్చించడం అంటే, అన్ని నియమాలను ఉల్లంఘించినట్లు అవుతుందని ఆయన అన్నారు. సభ సజావుగా సాగేందుకు ప్రతిపక్ష ఎంపిలు సహకరించాలని ఆయన కోరారు. మనం చర్చించడం కోసం చాలా ముఖ్యమైన విషయాలు ఉన్నాయని, జాతీయ క్రీడా విధాన్ని తామేమీ ప్రవేశపెట్టడంలేదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అనేది వ్యక్తిగత వ్యవస్థ అని, సుప్రీంకోర్టులో ఆ కేసు ఉందని, ఆ అంశాలను పార్లమెంట్‌లో చర్చించలేమని మంత్రి రిజిజు అన్నారు

# బీహార్‌లో కుల దురహంకార హత్య

## మామను చితగ్గొట్టిన విద్యార్థులు

**పాట్నా ప్రజా స్వేచ్ఛ**

బీహార్‌లో కుల దురహంకార హత్య కలకలం సృష్టించింది. రాష్ట్రంలోని దర్భాంగా మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ (డిఎంసిహెచ్)లో నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న రాహుల్ కుమార్(25)ను అతని మామ కాల్చి చంపాడు. ఈ సంఘటన వివరాల ప్రకారం..సుసాల్‌కి చెందిన రాహుల్, ప్రేమ్ శంకర్ ఝా అనే



వ్యక్తి కుమార్తె గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో కులాంతర వివాహం చేసుకున్నారు. ఝా ఈ వివాహాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. మంగళవారం సాయంత్రం కాలేజీ ప్రాంగణంలో రాహుల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపాడు.

# బీసీ రిజర్వేషన్లకు మోడీనే అడ్డంకి

- 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు నిద్రపోం
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్‌కు నివాళ్లు





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు ప్రధాని మోడీనే అడ్డంకి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణ బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా అడ్డు పడుతున్నారని ఆరోపించారు. 'బిల్లులు ఆమోదం తెలిపేందుకు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ అడిగి చాలా రోజులైంది.. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి సమాధానం రాలేదు. ఇదీ శోచనీయం. రేపటిలోగా అపాయింట్‌మెంట్ ఇచ్చి, సమస్యను విని పరిష్కరిస్తా రని ఆశిస్తున్నాం. నరేంద్ర మోడీ తాజాగా రాష్టపతిని కలిశారు. బీసీ బిల్లులపై అపాయింట్ మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ఏమైనా ఒత్తిడి చేశారా..! కావొచ్చు.. బలహీన వర్గాలన్నీ ఆలోచన చేయాలి' అని ముఖ్యమంత్రి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో తెలంగాణ ప్రజల శక్తిని తక్కువగా అంచనా వేయొద్దని, బీసీ బిల్లులకు ఆమోదం తెలపకపోతే ప్రధాని మోడీకి తెలంగాణ తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదిస్తారా? గద్దె దిగుతారా? అని నిలదీశారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా నిర్వహించిన కాంగ్రెస్ పోరుబాటలో ప్రధాని మోడీ టార్గెట్‌గా సీఎం రేవంత్ రెడ్డి కీలక కామెంట్లు చేశారు. 'నరేంద్రమోడీకి జంతర్ మంతర్ చౌరస్తా నుంచి సవాల్ విసురుతున్నా.. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా? లేదంటే మిమ్మల్ని గద్దెదించి, ఎర్రకోట మీద మూడు రంగుల జెండా ఎగరేసి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసి, 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుకోమంటారా? ఏది ఏమైనా బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మేం నిద్రపోం..' అని హెచ్చరించారు. 'అయ్యా.. నరేంద్రమోడీగారూ.. మీ గుజరాత్ నుంచి గుంట భూమి అడగలే. మీ పోరుబందర్ పోర్ట్ నుంచి గుక్కెడు నీళ్లడగలే.. మా తెలంగాణలో మా గడ్డ మీద బలహీనవర్గాలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చుకుంటామంటే మీ గుజరాత్ వాళ్లకు వచ్చిన కడుపు మంట ఏంటి? రిజర్వేషన్ల కోసం బిల్లులు ఆమోదించి.. 4.5 కోట్ల మంది ప్రజలు విజ్ఞప్తి చేస్తే మా బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకెవరిచ్చారని అడుగుతున్నా.. ' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**మా పోరాటం మోడీతోనే**
'మన పోరాటం.. రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న చంద్రశేఖర్‌రావుతోనో, కిషన్ రెడ్డితోనో, బండి సంజరుతోనో, రాంచందర్‌రావుతోనో కాదు.. మన పోరాటం కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడీతో..' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్న ఆలోచన నరేంద్రమోడీకి లేదు.. కానీ ఆయన మోచేతి నీళ్లు తాగుతున్న కిషన్ రెడ్డి, బండి సంజరు, రాంచందర్‌రావుకు ఏమైంది? మీరు మళ్లీ తెలంగాణకు రారా? తెలంగాణ ఓట్లు మీకు అవసరం లేదా? బీఆర్ఎస్ తెంపుకున్నట్టే తెలంగాణ రాష్ట్ర ప్రజలతో మీ పేగు బంధం తెంపుకున్నారా? ' అని ప్రశ్నించారు.

**సాధించి తీరుతాం...**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ బిల్లులు ఆమోదం పొందే వరకు తాము నిద్రపోమని స్పష్టం చేశారు. బలహీన వర్గాలపై కక్ష గట్టిన గత సీఎం కేసీఆర్ 50 శాతం రిజర్వేషన్లు మించకుండా చట్టం చేశారని విమర్శించారు. 'నాడు కేసీఆర్ చేసిన చట్టం నేడు రిజర్వేషన్లకు గుదిబండగా మారింది. తెలంగాణలో బలహీన వర్గాల బిడ్డలు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్లు కాకుండా అడ్డుగా ఉన్న ఈ చట్టాన్ని తొలగించాలని తాము ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపాం. దానిని ఆమోదించడం లేదు. వెనుకబడిన వర్గాలకు స్థానిక ఎన్నికల్లో విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీలో ధర్నాకు దిగాం. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా సాధించి తీరుతాం' అని ముఖ్యమంత్రి అన్నారు.
42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణలోనైనా ధర్నా చేయొచ్చని కానీ అక్కడ ధర్నా చేస్తే స్థానిక పార్టీలు మాత్రమే వస్తాయని.. అందుకే ఢిల్లీలో ధర్నా చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు ఎంపీలతో పాటు ఇండియా బ్లాక్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఎన్సీపీ, వామపక్షాలకు చెందిన వంద మంది ఎంపీలు పాల్గొని సంఘీభావం తెలియజేశారని ఆయన తెలిపారు.

## అల్ఫోర్స్ హై స్కూల్‌లో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం



**కరీంనగర్, -ప్రజా స్వేచ్ఛ**
కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ లో క్లస్టర్-7 బాలికల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. జ్యోతి వెలిగించి, పూజా కార్యక్రమాలతో ప్రారంభించిన ఈ వేడుకకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, అడ్మిన్ డీసీపీ వెంకటరమణ, అల్ఫోర్స్ అధినేత డా. నరేందర్ రెడ్డి తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు క్రీడల్లో కృషి చేసి విజయం సాధించాలని, పరాజయాన్ని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని నేతలు సూచించారు. దీప మాలిక్ వంటి అథ్లెట్లను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల 35 పాఠశాలల నుండి 2500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, గౌరవ వందనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నేత అంగిడి కుమార్ హెచ్చరిక




**జమ్మికుంట, -ప్రజా స్వేచ్ఛ**
జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లో వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతోందని, ఎక్సైజ్ శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా), పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయంతో పాటు నాణ్యతలేని ఆహారం విక్రయించడం ప్రజల ఆరోగ్యానికి హానికరమని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలని, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## గట్టికల్ లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ



**రాయపర్తి, ప్రజా స్వేచ్ఛ**
రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా మాజీ సర్పంచ్ చెవ్వ కాశీనాదం అధ్వర్యంలో కోరిన కోరికలు తీర్చే గ్రామ దేవత పోచమ్మ తల్లి శ్రావణమాస బోనాలు ఘనంగా జరిగాయి. భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, గ్రామ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పార్టీ అద్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ముత్యాలమ్మ తల్లి బోనాలు

కార్యక్రమాలను పరిశీలించిన ప్రసన్న రాణి




**మహబూబాబాద్. -ప్రజా స్వేచ్ఛ**
కేసముద్రం స్టేషన్ లో 10.08.2025 నాడు జరగబోయే ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్బంగా ముత్యాలమ్మ గుడిని కమిషనర్ ప్రసన్న రాణి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు అందరుసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించి, సిబ్బంది కి గుడి చుట్టు శు భ్రంగా ఉంచాలని, 10.08.2026 ఆదివారం రోజు పోతురాజు వేషాలతో శివశక్తులతో కళాకారులతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, ముత్యాలశివకుమార్, మాజీ వార్డ్ మెంబర్ బాలునాయక్, బాదావత్ సుమన్, మున్సిపల్ వార్డ్ ఆఫిసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రావిర్యాల చెరువు సుందరీకరణ పనులను పర్యవేక్షించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం -ప్రజా స్వేచ్ఛ**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రావిర్యాల చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ "పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా, వేగంగా పనులను పూర్తి చేసి చెరువును ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఈ అభివృద్ధి కార్యక్రమాలు భావితరాలకు గుర్తుండిపోయే విధంగా ఉండాలి," అని ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, -ప్రజా స్వేచ్ఛ**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరియాల గ్రామంలో జరుగుతున్న శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "బోనాల సందర్భంగా వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జల, విద్యుత్, రవాణా, శుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలు సమర్థంగా అందుబాటులో ఉండేలా అధికార యంత్రాంగం పని చేయాలి," అని స్పష్టం చేశారు. ఈ సమీక్ష కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేస్తోంది

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శలు



**కరీంనగర్, -ప్రజా స్వేచ్ఛ**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్లేట్ ఫిరాయించిందని, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి బీసీ సమాజానికి ద్రోహం చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీజేపీ "హర్ ఘర్ బిజెపి" కార్యక్రమంపై సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న బిల్లుకు అసెంబ్లీలో బీజేపీ మద్దతు తెలిపిందని, కానీ మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టంగా తెలిపిందన్నారు. ముస్లింలను బీసీల్లో కలపడం రాజ్యాంగ విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్, బోయిన్పల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన

కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం




**వర్ధన్నపేట -ప్రజా స్వేచ్ఛ**
నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు. వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన శ్రీరాం చంద్రయ్య హన్మకొండలో నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ నీటి తీర్వ సంఘం మాజీ చైర్మన్ కరిమిళ్ల సంపత్ రావు, మాజీ ఎంపీటీసీ భూషబోయిన సంపత్ యాదవ్, సమ్మెట శ్రీనివాస్, మార్త సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వికాసం లేని చోట సమాజ వికాసం జరగదు.

### కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు

**ప్రజా స్వేచ్ఛ - హైదరాబాద్ ప్రతినిధి**

హస్తినాపురం కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. జయంతిని ఉద్దేశించి ఆయన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ.వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి విద్య ఒక చోదక శక్తిగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరికి ఉచిత ,నిర్బంధ సమాన విద్య ప్రభుత్వ మే ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని అభిప్రాయపడ్డారాని ఆయన సేవలను



కొనియాడారు.కానీ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో విద్య ప్రైవేట్ పరమై కార్పొరేట్ కబంధహస్తాల్లో విలవిల లాడుతుందని ప్రభుత్వాలకు విద్యపై చిత్తశుద్ధి లేక పాఠశాల విద్య నుండి,ప్రైవేటు యూనివర్సిటీల వరకు పెద్ద ఎత్తున విద్యా వ్యాపారం జరుగుతుందని పేదలకు విద్య ఆర్థిక భారమై విద్యకు దూరమవుతున్నారని దీన్ని అడ్డుకోవడానికి తెలంగాణలో ప్రతి పౌరుడు ఆలోచించాల్సిన అవసరం ఉందని కార్పొరేట్ విద్యను తెలంగాణ పోలిమేర దాటించాలని ప్రైవేట్ విద్యను రద్దుచేసి ప్రభుత్వమే విద్యను నిర్వహించాలని విద్య వికాసం లేని చోట సమాజం వికాసం జరగదని చెన్నోజు శ్రీనివాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చీఫ్ అడ్వైజర్ గంగుల నరసింహారెడ్డి,బచ్చు రామకృష్ణ,యోగేష్ యాదవ్ , పొదిళ్ల శ్రీనివాస్,బొల్లంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రసేన అధ్యక్షుడు గా అమ్ముల ప్రవీణ్.




**ప్రజా స్వేచ్ఛ - మెట్ పల్లి ప్రతినిధి**

మెట్ పల్లి పట్టణ ఇంద్రసేన అధ్యక్షుడు గా అమ్ముల ప్రవీణ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చెన్న కేశవ స్వామి ఆలయంలో నిర్వహించిన మీటింగు లో యూత్ సభ్యులు ప్రవీణ్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తనను ఏక గ్రీవంగా ఎన్నుకున్న యూత్ సభ్యుల కు ధన్యవాదాలు తెలిపారు. యూత్ అభ్యున్నతికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రోగ నిరోధక శక్తిని పెంచేందుకు చిన్నారులకు తల్లిపాలు చాలా అవసరం

-గర్భిణీలు,బాలింతలు, మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన
-సుధా ఐసిడిఎస్ సూపర్వైజర్



**ప్రజా స్వేచ్ఛ - వనపర్తి జిల్లా ప్రతినిధి**

పెద్దమందడి మండలం, పామిరెడ్డిపల్లి గ్రామంలోని, అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పామిరెడ్డిపల్లి గ్రామంలోని 1వ,2వ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు బాలింతలు మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధా మాట్లాడుతూ చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తల్లిపాలలో గల పోషకాల గురించి వివరిస్తూ.. ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, పౌష్టిక ఆహారం గురించి మహిళలకు అవగాహన కల్పించారు. తమ పిల్లల క్షేమం కోసం అంగన్వాడి కేంద్రాల్లో పోష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధా, ఏఎన్ఎం కౌసల్య, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సునీత, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఆశ వర్కర్లు, చిన్నారులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మారుతి శివ గణేష్ ని పరామర్శ



**ప్రజా స్వేచ్ఛ - జగ్గంపేట ప్రతినిధి**

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం బలబద్రపురం గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన మరోతి శివ గణేష్ సోదరుడు మరోతి గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ తోట,శ్రీ రాంజీ,జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా,జగ్గంపేట నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు కరుటూరు వీర్రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి పరుపులుసూరిబాబు,గుర్రపాలెం సర్పంచ్ చీపురుపల్లి రాఘవ, జగ్గంపేట నియోజకవర్గం యువత అధ్యక్షులు నక్క రెడ్డి విష్ణు చక్రవర్తి,జగ్గంపేట మండలం ఉపాధ్యక్షులు బోమాడి గణపతి రావు , జగ్గంపేట మండల యువత అధ్యక్షులు పడాల రాజేష్ , జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్ నకిరేడ్డి ప్రసాద్ తదితరులు

## వెహికల్ చెకింగ్ లో పాల్గొన్న ఏసిపి చక్రపాణి

**ప్రజా స్వేచ్ఛ -ఘట్కేసర్ ప్రతినిధి**



మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటపురం గ్రామం కమాన్ సమీపంలో సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు మల్కాజ్గిరి డివిజన్ ఏసిపి ఎస్ చక్రపాణి ఆధ్వర్యంలో పోచారం ఐటిసి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ బి రాజు మరియు వారి సిబ్బందితో కలిసి ముందస్తు ఎలాంటి నేరం జరగకుండా చూడడానికి నేర నివారణల చర్యల్లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యే టి.మేఘా రెడ్డి ఆదేశాల మేరకు జయశంకర్ జయంతి వేడుకలు



**ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి.**

వనపర్తి జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సిబ్బంది ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ అడ్వకేట్ బుచ్చన్న అధ్యక్షతన,ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సిబ్బంది అందరూ కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చాటి,మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్,ఆయన ఆశయ సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడాయన ఆచార్య జయశంకర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యార పోగు వెంకటేష్,తిరుపతయ్య యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్,బాలు,కాజా బాబా, ప్రసాద్,ఆర్.నరేష్ యాదవ్, ఆర్.రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ వ్యక్తి ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు



**ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఘట్కేసర్ లోని గాంధీ నగర్ లో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా తేదీ 5.08.2025 మంగళవారం రోజు సాయంత్రం ఒక వ్యక్తి బ్యాగుతో అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీస్ సిబ్బందిని చూసి పారిపోతుండగా ఆ వ్యక్తిని పట్టుకొని విచారించగా తన పేరు షేక్ షాహిద్ తండ్రి కలీం ఘట్కేసర్ నివాసి అని తెలియపరిచారు అతన్ని పూర్తిగా విచారించగా తనకు గంజాయి పీల్చే అలవాటు ఉందని మరియు అమ్మే అలవాటు కూడా ఉందని నేరం ఒప్పుకున్నాడు అతని నుండి గంజాను మరియు సెల్ ఫోనును స్వాధీనం చేసుకొని దర్యాప్తులో భాగంగా బుధవారం రోజు రిమాండ్ కు తరలించడం జరిగినదని పోలీసు వారు మీడియాకు తెలియపరచడం జరిగింది

## ఘట్కేసర్ నూతన సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు

**ప్రజా స్వేచ్ఛ - ఘట్కేసర్ ప్రతినిధి**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ బాలస్వామిని బుధవారం ఘట్కేసర్ మండలం ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ చిన్నపాక సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు జనరల్ సెక్రెటరీ చిన్నపాక సంజయ్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు రత్న సంపత్ చిత్ర బాల రత్నం నర్సింగ్ రావు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన




**మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ**

మెట్ పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం మెట్ పల్లి పోలీస్ శాఖ వారు సైబర్ క్రైమ్ పట్ల అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేడు టెక్నాలజీ తో పాటు మోసాలు పెరగాయని విద్యార్థులకు వివరించారు. చదువుకున్న వారే ఎక్కువ సంఖ్యలో సైబర్ మోసాలకు బలి అవుతున్నారని కాబట్టి సైబర్ మోసాల పట్ల తల్లి దండ్రులకు, బంధువులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాలకు వచ్చిన ఎస్ఐ గారిని మర్యాదపూర్వకంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ సాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పెండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అమ్మపాలు అమృతంతో సమానం

### జ్యోతి ఐసిడిఎస్ సూపర్వైజర్



**ప్రజా స్వేచ్ఛ - వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా కేంద్రంలో దండుగేరి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి బెన్ఫిషర్స్ కు అవేర్నెస్ కల్పిస్తూ,తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు.తల్లిపాలు వారోత్సవాలు పురస్కరించుకొని బుధవారం దండుగేరి అంగన్వాడి కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పించారు.తల్లి అందించే పాలలోనే పుట్టిన బిడ్డకు అన్ని రకాల విటమిన్లు,పోషక విలువలు అందుతాయి అని ప్రతి బాలింత గమనించి,గుర్తించి విధిగా పాలను అందించాలన్నారు.తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అన్నారు. తల్లిపాలలో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారుపుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు.తల్లిపాల ప్రాముఖ్యం పై తల్లులకు,గర్భిణులకు, అవగాహన కల్పించారు.తల్లి అందించే మూర్రుపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయాని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అన్నారు.అలాగే అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి,దండుగేరి అంగన్వాడీ టీచర్లు జి.పద్మ,నీరజ,శారద,విద్యుల్లత, శ్రీవాణి,స్వర్ణలత,కాజా భాను, ఇందిరా,సుజాత కమిటీ మెంబర్స్,పిల్లల తల్లులు పాల్గొన్నారు

## వెల్దండలో వేట కొడవళ్లతో దాడి

### - వ్యక్తి మృతి

**వెల్దండ,ప్రజా స్వేచ్ఛ**

వెల్దండ మండల కేంద్రంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో బెల్లంకొండ రాములు (40) అనే వ్యక్తి వేట కొడవళ్లతో దాడికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కల్వకుర్తికి చెందిన కొందరు పందులు దొంగిలించారని నెపంతో ఈ దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు .ఈ ఘటనలో మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుని బంధువులు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 166 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్‌లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలకు అనుగుణంగా కీలక వడ్డీ రేట్లను యథావిధిగా కొనసాగించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం 80,694.98 ఫ్లాట్‌గా మొదలైంది. ఇంట్రాడేలో 80,834.43 పాయింట్ల గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,448.82 పాయింట్లకు పడిపోయింది.చివరకు 166.26 పతనమై.. 80,543.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 75.35 పాయింట్లు తగ్గి 24,574.20 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం తగ్గాయి. నిఫ్టీలో విప్రో, సన్ ఫార్మా, జియో ఫైనాన్షియల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా అత్యధికంగా నష్టపోగా.. ఏషియన్ పేయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ (0.6 శాతం) మినహా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మీడియా, రియాల్టీ, ఫార్మా, ఎఫ్ఎంసీజీ ఒకటి నుంచి 2శాతం తగ్గాయి. ఇతర రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

## పసిడి పరుగులు.. తులం ఎంత పలుకుతుందంటే..?

బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. స్టాకిస్టుల నుంచి కొనుగోళ్లు జరుపడంతో ధరలు పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం రూ.200 పెరిగి తులానికి రూ.99,020కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.100 పెరిగి తులానికి రూ.98,600కి చేరింది. అదే సమయంలో వెండి ధర కిలోకు రూ.500 పెరిగి రూ.1,12,500కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ మాట్లాడుతూ బుధవారం సానుకూల ధోరణి కనిపించిందని.. డిమాండ్ కొనసాగడంతో ధరలు పెరిగాయని తెలిపారు. ఔషధ దిగుమతులపై కొత్త సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం హెచ్చరించిన విషయం తెలిసిందే.ప్రస్తుతం తక్కువగానే మొదలై కాలక్రమేణా 250 శాతానికి పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. సెమీకండక్టర్లు, చిప్‌లు సుంకాలకు సంబంధించి త్వరలో ప్రకటన వెలువడుతుందని ట్రంప్



పేర్కొన్నారు. సుంకాలపై అనిశ్చితి కారణంగా బంగారంపై రిస్క్ ప్రీమియం పెంచిందని తెలిపారు. త్వరల వెలువడనున్న ఫెడరల్ రిజర్వ్ సభ్యుల ప్రసంగాలపై పెట్టుబడిదారులు నిఘా వేసి ఉంచారని.. ఇది బులియన్ ధరల దిశపై మార్గదర్శకంగా ఉంటుందని చెప్పారు. మరో వైపు బంగారం, వెండి ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో పడిపోయాయి. న్యూయార్క్‌లో గోల్డ్ స్పాట్ 17.51 తగ్గి ఔన్సుకు 3,363.35 డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయంగా వెండి స్పాట్ 0.12 శాతం తగ్గి ఔన్సుకు 37.76కి చేరుకుంది. అంతర్జాతీయంగా ఔన్సుకు 3,360 కంటే తక్కువకు చేరుకోవడం వల్ల బంగారం ధరలు బలహీనంగా ఉన్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ (కమోడిటీ అండ్ కరెన్సీ) జతిన్ త్రివేది అన్నారు. గత కొన్ని రోజులుగా డాలర్ ఇండెక్స్ సానుకూల వృద్ధిని చూస్తుందని.. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా బంగారం ధరలకు మద్దతు లభిస్తుందని చెప్పారు. వాణిజ్య ఉద్రిక్తతలు నిరంతరం పెరుగుతున్నాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా అన్నారు. యూరోపియన్ యూనియన్ డిమాండ్‌ను నెరవేర్చకపోతే 35శాతం వరకు సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. ఈ క్రమంలో కొత్త సుంకాలు ఆర్థిక వ్యవస్థపై మరింత ఒత్తిడిని కలిగిస్తాయని.. ఇతరదేశాలతో అమెరికా వాణిజ్య చర్చలను పెట్టుబడిదారులు నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. ద్రవ్యోల్బణం పెరగడానికి తీయొచ్చని.. బంగారం ధరలకు మద్దతు ఇవ్వవచ్చని చెప్పారు.

## ఐపీవోకు ఇండోసోల్?

హైదరాబాద్,

హైదరాబాద్‌కు చెందిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ, సోలార్ పీవీ మ్యాన్యుఫ్యాక్చరర్ ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించాలని చూస్తున్నది. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నడుస్తున్న 1 గిగావాట్ లైన్ పనులు పూర్తయితే ఐపీవోకు రంగం సిద్ధం కానున్నది. ఇండోసోల్.. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటీవ్ (పీఎల్ఐ) స్కీమ్ కింద గుర్తింపును పొందినట్టు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సీఎండీ ఎన్ విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. రెండు విడుతల్లో మొత్తం రూ.5,175 కోట్ల ప్రోత్సాహకాలు అందుకున్నట్టు చెప్పారు.

SSE FOR SMART SUSTAINABLE ENERGY

## సెప్టెంబర్‌లో ఆసియా కప్.. సెలెక్టర్లకు సవాల్‌గా జట్టు ఎంపిక..! ఆ ముగ్గురికి ఛాన్స్ వచ్చేనా..?

భారత జట్టు ఇంగ్లండ్ పర్యటన ముగిసింది. ప్లేయర్స్ అంతా స్వదేశానికి తిరిగి వస్తున్నారు. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోన టీమిండియా అద్భుతంగా రాణించింది. ఇకపై భారత జట్టు ఆసియా కప్‌కు సన్నద్ధం కానున్నది. ఈ ఏడాది సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ మొదలు కానున్నది. ఈ సారి ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరుగనున్నది. ఆసియా కప్ జట్టును ఎంపిక చేసేందుకు సెలక్షన్ కమిటీకి పెద్ద సవాల్‌గా మారింది. టీ20 జట్టు ఇటీవల కాలంలో నిలకడగా రాణిస్తూ వచ్చిన విషయం తెలిసిందే. ఈ నెల మూడోవారం వరకు ఆసియా కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటిస్తుందని భావిస్తున్నారు. జట్టులో చోటు కోసం యశస్వి జైస్వాల్, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ పోటీలో ఉన్నారు.సెప్టెంబర్ 28న జరిగే టీ20 టోర్నీలోని ఫైనల్‌కు భారత్ అర్హత సాధిస్తే.. కొద్దిరోజులకే వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగే




టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్‌లో భారత్ వెస్టిండీస్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఐపీఎల్ చివరి సీజన్‌లో యశస్వి మంచి ఫామ్‌లో కనిపించాయి. 160 స్ట్రయిక్ రేట్‌తో 559 పరుగులు చేశాడు. గిల్ 15 మ్యాచుల్లో 155 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 650 పరుగులు చేరశాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుతో శుభ్‌మన్ గిల్‌తో ఓపెనింగ్‌కు దిగే సాయి సుదర్శన్ సైతం 156 స్ట్రయిక్ రేట్‌తో 759 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను దక్కించుకున్నాడు. ఈ ముగ్గురికి టీ20 జట్టులో చోటు కల్పిస్తారా? లేదా ఉన్నది చూడాల్సిందే. ఆసియా కప్‌లో ఆడే ప్లేయర్స్ అంతా ఫైనల్ వరకు 21 రోజులు అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. ఆసియా కప్ కోసం 17 మంది సభ్యులతో జట్టును ఎంపిక చేయనుండగా.. ప్రస్తుతం ఉన్న ఆప్షన్స్‌ను సెలెక్టర్లు జాగ్రత్తగా పరిశీలించన్నట్లు బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది. ఆసియా కప్ యూఏసీలో ఆసియా కప్ జరుగనున్న విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్‌ని బట్టి చూస్తే యశస్వి, గిల్, సాయి సుదర్శన్ టాప్ ఆర్డర్‌లో కీలక ఆటగాళ్లు అయ్యే అవకాశం ఉంది. సాయి సుదర్శన్ టీ20ల్లో అద్భుత ఫామ్‌లో ఉన్నాడు.

## ఐసీసీ ర్యాంకింగ్స్ టెస్ట్ ర్యాంకింగ్స్..

### హైదరాబాదీ బౌలర్ సిరాజ్‌కు కెరియర్‌లో అత్యుత్తమ ర్యాంకు..!

ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. ఓవల్‌లో జరిగిన చివరి ఓవల్ టెస్ట్‌లో సిరాజ్ కారణంగానే టీమిండియా ఆరు పరుగుల తేడాతో గెలవగలిగింది. దాంతో భారత్ సిరీస్‌ను 2-2 సమం చేయగలిగింది. ఐదో టెస్ట్ మ్యాచ్ చివరి రోజున మ్యాచ్, సిరీస్‌ను గెలవడానికి ఇంగ్లాండ్‌కు 35 పరుగులు అవసరం కాగా.. సిరీస్‌ను సమం చేయడానికి భారత్‌కు నాలుగు వికెట్లు అవసరం. ఐదోరోజు సిరాజ్ మూడు వికెట్లు కూల్చి భారత్‌కు విజయాన్ని కట్టబెట్టాడు. సిరాజ్ 12 ర్యాంకులు మెరుగుపరుచుకొని 15వ స్థానానికి చేరుకున్నాడు. హైదరాబాదీ బౌలర్‌కు ఇదే కెరియర్‌లో



అత్యుత్తమ ర్యాంకు. ఇంతకు ముందు ఈ ఏడాది జనవరిలో 16వ ర్యాంక్ వరకు చేరాడు. వర్క్ మేనేజ్‌మెంట్ నేపథ్యంలో బుమ్రాకు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే.ఈ సిరీస్‌లో మూడు మ్యాచులు ఆడిన జస్ప్రీత్ బుమ్రా 889 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ సైతం అత్యుత్తమంగా 59వ ర్యాంక్‌కు చేరుకుడున్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌లో సెంచరీ సాధించి తిరిగి టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. యశస్వి మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 5వ స్థానానికి చేరుకున్నాడు. టాప్-10లో ఉన్న మరో బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఒక స్థానం దిగజారి 8వ ప్లేస్‌కు చేరుకున్నాడు. గాయం కారణంగా పంత్‌కు దూరమైన విషయం తెలిసిందే. దాంతో ఓవల్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్ జో రూట్ అద్భుత బ్యాటింగ్ చేయగా.. ప్రస్తుతం బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సెంచరీ హీరో హ్యారీ బ్రూక్ రెండో స్థానానికి చేరుకున్నాడు. బౌలర్లలో ఇంగ్లాండ్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్, జోష్ టంగ్ సైతం కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్స్‌కు చేరుకున్నారు. అట్కిన్సన్ తొలిసారిగా టాప్ 10లోకి ప్రవేశించగా.. టంగ్ 14 స్థానాలు మెరుగుపడి 46వ స్థానానికి చేరాడు.

# స్పోర్ట్స్

## రషీద్ ఖాతాలో అరుదైన రికార్డు




**లండన్**

అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టీ20 చరిత్రలో సరికొత్త రికార్డు లిఖించాడు. ఇంగ్లండ్‌లో జరుగుతున్న ‘ది హండ్రెడ్’ టోర్నీలో లండన్ స్పిరిట్ తరఫున ఆడుతున్న రషీద్.. ఓవల్ ఇన్‌విసిబుల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టి పొట్టి ఫార్మాట్‌లో 650 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా రికార్డులకెక్కాడు.ఈ మ్యాచ్‌లో 20 బంతులేసిన రషీద్.. 11 పరుగులే ఇచ్చి 3 వికెట్లు తీశాడు. టీ 20 (అంతర్జాతీయ, లీగ్‌లు కలిపి)లలో రషీద్ 478 ఇన్నింగ్స్‌లలో 651 వికెట్లు తీయగా విండీస్ దిగ్గజం డ్వేన్ బ్రావో 631 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు.




# ఘాటి ట్రైలర్ విడుదల

## సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు కానీ ....

లేడీ సూపర్ స్టార్ అనుష్క శెట్టి తన కెరీర్ స్పీడ్ పెంచింది. రెండు సంవత్సరాల క్రితం వచ్చిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమా మంచి విజయాన్ని అందుకుని, ఆమెకు మళ్లీ బజ్ తీసుకువచ్చింది. ఇప్పుడు అనుష్క మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే 'ఘాటి' . ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు క్రిష్ జాగర్లమూడి. ఈ క్రేజీ కాంబినేషన్ గతంలో వేదం సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ఓ ప్రత్యేక స్థానం ఏర్పరిచింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ కలిసి మళ్లీ ఘాటి కోసం జతకట్టారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, ఈ సినిమా కోసమే క్రిష్ తన మరో సినిమా హరిహర వీరమల్లును తాత్కాలికంగా విరమించాడన్న వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొట్టాయి. అయితే తాజాగా మూవీ ట్రైలర్ విడుదల చేశారు.ట్రైలర్‌లో ప్రతి సన్నివేశం ఆకట్టుకుంటుంది.విలేజ్ మహిళా మాస్ అవతార్‌లో అనుష్క లుక్ బాగుంది. ఆమె యాక్షన్ సీక్వెన్సెస్‌లో అదరగొట్టింది. ట్రైలర్ మొత్తం కూడా యాక్షన్ డ్రాప్‌లోనే సాగింది. చివరలో సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు కానీ.. అనే పవర్ ఫుల్ డైలాగ్ వినిపించింది. మిగతా డైలాగ్స్ కూడా చాలా పవర్ ఫుల్‌గా ఉన్నాయి.మూవీని సెప్టెంబర్ 5, 2025న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ ట్రైలర్ ద్వారా తెలియజేశారు. ట్రైలర్ చూస్తుంటే ఈ మూవీతో అనుష్క మరో భారీ హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తుంది. విక్రమ్ ప్రభు, అనుష్క శెట్టి ప్రధాన పాత్రలలో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బేనర్‌పై తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్, సాంగ్స్ అందరినీ ఆకట్టుకుని, సినిమా పట్ల అంచనాలను హైకు తీసుకెళ్లాయి. ముఖ్యంగా అనుష్కను మరో కోణంలో చూపించేందుకు క్రిష్ తీసుకున్న ఈ కొత్త ప్రయత్నం చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమా ఎప్పుడో విడుదల కావల్సి ఉన్నా అనేక కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. మధ్యలో రిలీజ్ డేట్‌కు సంబంధించి ఎలాంటి క్లారిటీ కూడా ఇవ్వలేదు.మొత్తానికి ఈ చిత్రం సెప్టెంబర్ 5న విడుదల కానుండడంతో ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# పెద్ది కోసం కిస్సిక్ బ్యూటీ..

## రంగస్థలంలో ఉన్నట్లే పెద్ది సినిమాలో ఒక ఐటెంసాంగ్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం పెద్ది . ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ఫస్ట్ గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టాలీవుడ్ మాత్రమే కాదు పాన్ ఇండియా మొత్తం ఈ సినిమా కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.ఇక తాజాగా పెద్ది సినిమా గురించిన ఒక వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సినిమాలో కూడా రంగస్థలంలో ఉన్నట్లే ఒక ఐటెంసాంగ్ ఉందట. ఉత్తరాంధ్ర ఫోక్ సాంగ్ గా ఈ సాంగ్ ను తెరకెక్కించబోతున్నారని తెలుస్తోంది. ఇక ఈ సాంగ్ లో చరణ్ పక్కన చిందేయ్యడానికి అందాల భామ శ్రీలీల ను రంగంలోకి దించారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో స్టార్ హీరోయిన్లు.. స్పెషల్ సాంగ్స్ చేయడానికి ఏ మాత్రం వెనుకాడడం లేదు. ఇప్పటికే శ్రీలీల.. కిస్ కిస్ కిస్సిక్ అంటూ పుష్ప 2 లో బన్నీ సరసన ఆడిపాడింది.కిస్సిక్ సాంగ్ శ్రీలీల రేంజ్ నే మార్చేసింది. అందుకే చరణ్ కు ధీటుగా డ్యాన్స్ వేసే హీరోయిన్ కోసం వెతికి వెతికి చివరకు శ్రీలీల వద్ద వచ్చి ఆగాడట బుచ్చిబాబు. ఇక ఇప్పటికే శ్రీలీలను సంప్రదించగా అమ్మడు కూడా సై అనేసిందని సమాచారం. త్వరలోనే వీరి మధ్య సాంగ్ షూటింగ్ ను మొదలుపెట్టనున్నారట. ఇదే కనుక నిజం అయితే థియేటర్ లో వీరిద్దరి డ్యాన్స్ కు బాక్సులు బద్దలు అవ్వడం ఖాయమే అని చెప్పాలి. నిజం చెప్పాలంటే శ్రీలీలకు ఈ మధ్య ఐటెంసాంగ్స్ నే బాగా పేరు తెస్తున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే పరాజయాలతోనే నెట్టుకొస్తోంది. ప్రస్తుతం అమ్మడి ఆశలన్నీ మాస్ జాతర పైనే పెట్టుకుంది. మరి ఆ సినిమా అమ్మడికి హిట్ ను అందిస్తుందా.. ? లేక మళ్లీ పెద్ది లోని ఐటెంసాంగ్ తోనే పేరు తెచ్చుకుంటుందా.. ? అనేది చూడాలి.




# పెళ్లి చేసుకుని.. పిల్లలు కనాలని ఉంది.. కానీ అది ఒక్కటే ప్రాబ్లెమ్

నాకు పెళ్లి చేసుకోవాలని ఉంది.. పిల్లలు కనాలని ఉంది అని అంటున్నారు మృణాల్ ఠాకూర్ అదేదో జస్ట్ ఇప్పుడు పుట్టిన ఆలోచన కాదు. ఎప్పటి నుంచో ఉంది. నా చిన్నప్పటి నుంచీ నాదైన కుటుంబం మీద నాకు చాలా క్లారిటీ ఉంది అని చెబుతున్నారు.కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు ఈ మాటలేంటని విన్నవారందరూ వండర్ అవుతున్నారు. కెరీర్‌కీ, పెళ్లికి సంబంధం ఉందా? అంటే కచ్చితంగా ఉంటుందనే అంటున్నారు మృణాల్. ఇప్పుడు డైరీల్లో కాల్షీట్లన్నీ ఫుల్‌గా ఉన్నాయి.ఏడాదికి రెండు, మూడు సినిమాల రిలీజులున్నాయి. వాటి షూటింగులు, ప్రమోషన్లు, డబ్బింగ్‌లూ అంటూ చాలా బిజీగా ఉన్నాను. అందుకే పెళ్లి ఇమీడియేట్‌గా చేసుకోవాలని అనుకోవడం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు.పెళ్లి గురించి ఇంతగా మాట్లాడుతున్నారంటే.. మనసులో ఎవరైనా ఉన్నారా? అనే అనుమానాలు వెంటనే మొదలవుతాయి. అలాంటిదేమీ లేదు. సరైన టైమ్ వచ్చినప్పుడు అన్నీ పర్ఫెక్ట్ గా కుదురుతాయన్నది నా నమ్మకం అని అడగబోయే ప్రశ్నకు ముందుగానే ఆన్సర్ ఇచ్చేస్తున్నారు ఈ లేడీ.నార్త్ లో వరుసగా ప్రాజెక్టులు సైన్ చేస్తున్నారు మృణాల్. సౌత్‌లో అల్లు అర్జున్ – అట్లీ మూవీలోనూ మంచి రోల్ చేస్తున్నారు. కోలీవుడ్ నుంచి చాలా మంది కథలు వినిపిస్తున్నారట. బిజీగా ఉండాలనో, సంపాదించేయాలనో సినిమాలు చేయట్లేదట మృణాల్. మంచి సబ్జెక్టులో ఇన్వాల్వ్ అయితే ఆ కిక్కే వేరన్నది ఈ లేడీ ఫీలింగ్. గుర్తుండిపోయే సినిమాలు చేయాలన్నదే టార్గెట్ అంటున్నారు హాయ్ నాన్న బ్యూటీ.



# ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో మంచు మనోజ్ కొత్త సినిమా..



టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా "డేవిడ్ రెడ్డి" అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి.ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు ఢిల్లీలో పెరిగాడు ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే "డేవిడ్ రెడ్డి"లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు.సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోందని తెలుస్తోంది.టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. #MM21 టైటిల్ 'డేవిడ్ రెడ్డి'. ఇది 1897 –1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా" అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు "డేవిడ్ రెడ్డి" అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492